
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం


ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 22-12-2025 సంపుటి : 1 సంచిక : 102 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar




## బెంగాల్‌లో విజయానికి ద్వారాలు

● బీహార్ ఫలితాలు బీజేపీకి మార్గసూచనలు ● బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోడీ ● టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని తీవ్ర విమర్శలు



బిహార్ ఎన్నికల ఫలితాలు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కొత్త ద్వారాలు తెరిచాయని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నదియా జిల్లా తహెర్‌పుర్‌లో నిర్వహించిన బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల ర్యాలీకి హాజరుకాలేకపోయినందుకు క్షమాపణలు తెలిపారు. ప్రసంగంలో ప్రధాని మోదీ బంగాల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలోని దూర ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబాటుతో బాధపడుతున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాలకు ఆధునిక కనెక్టివిటీ అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రహదారులు, రైల్వేలు, డిజిటల్ మౌలిక వసతుల ద్వారా బంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.

## సామాజిక అసమానతలు రూపుమాపే ఆయుధం విద్య

● నైపుణ్యం, మానవ విలువలు ఉన్న విద్యను అందించడమే మా లక్ష్యం ● దీర్ఘకాల అభివృద్ధికి మానవ మూలధనం లోతైన పునాది ● లయోలా విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


2 లో

సమాజంలో పాతుకుపోయిన అసమానతలను రూపుమాపమే ప్రధాన ఆయుధం విద్య మాత్రమేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన మేడ్చల్ జిల్లా సుచిత్ర లోని లయోలా అకాడమి విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, మైనంపల్లి హనుమంతరావు , తెలంగాణ ఉద్యమ కారుడు గాదె ఇన్నయ్య తో పాటు లయోలా అకాడమికి చెందిన డా.కేపీ స్టానిష్లవ్స్, ఎస్‌జే, ఏ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నైపుణ్యం తోపాటు మానవ విలువలు కలిగిన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్

● గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించింది ● పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసింది ● కేంద్ర నిర్ణయాలను తప్పుపట్టిన సోనియాగాంధీ



## ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల

● కానరాని ట్రంప్ ఫొటోలు, డాక్యుమెంట్లు ● అమ్మాయిలతో మైఖేల్ జాక్సన్, బిల్ క్లింటన్! ● ట్రంప్ ఫొటోలను కావాలనే దాచారంటున్న విపక్ష డెమొక్రాట్లు ● చట్టానికి లోబడే ఫైల్స్‌లో మార్పులు చేస్తున్నామన్న అమెరికా న్యాయశాఖ




## జగన్‌కు చంద్రబాబు, పవన్, షర్మిల బర్త్‌డే విషెస్



వైకాపా అధ్యక్షుడు జగన్ కు ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు."జగన్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకర జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. "జగన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖసంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పోస్ట్ చేశారు. జగన్‌కు దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు షర్మిల పేర్కొన్నారు. జగన్‌కు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో, ప్రజాసేవలో కొనసాగాలన్నారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి

● ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి ● నెలాఖరులోపు జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలి ● రవాణా, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలులో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

● రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా? ● ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం ● ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు ● రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి ● వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి ● అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు


2 లో

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

● భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలి ● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ద్వారా తగ్గిన వ్యాధులు ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి


2 లో

ఏలూరు జిల్లా నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని పర్యావరణం లో అవకాశాలు అనే థీమ్ తో కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి లాంఛనంగా ప్రారంభించారు. చీపుర్లు చేత బట్టి గ్రామస్తులతో కలిసి రహదారులను శుభ్రం చేశారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రత, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులను దగ్గర ఉండి శుభ్రం చేయించారు. విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు.

## గాంధీ కుటుంబం పేరు చెబితే బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు


2 లో

● గాడ్సేని పూజించే వారు కాబట్టే గాంధీ పేరు తొలగించారు ● కేంద్ర వైఖరిపై నిరసనలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ నగరంలో కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ ఎంజీ రోడ్లో పీసీసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనలో టీపీసీసీ చీఫ్ మహేశు క్మార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, జూపల్లి కృష్ణారావు, వివేక్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే నవీన్యాదవ్, వీహెచ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ అపర భగీరథుడు

● అమరజీవి జలధార - ఆంధ్ర ప్రజల జీవధార ● చంద్రబాబు ఆలోచన - పవన్ కల్యాణ్ ఆచరణ


2 లో

తాగునీరు లేక తల్లడిల్లుతున్న వేలాది గ్రామాలలోని కోటి 21లక్షల కుటుంబాలకు మంచినీరు అందించే దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందడుగు వేసి మరో చరిత్ర సృష్టించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ఉమ్మడి జిల్లాలలో నిర్మితమవనున్న 5 ప్రాజెక్టులకు అమరజీవి జలధార అని నామకరణం చేయడం ద్వారా డీసీఎం సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. తద్వారా పురాణాలలో గంగానదిని దివి నుంచి భువికి తెచ్చిన అపర భగీరథుడిని తలపింపజేశారని ఆయన వ్యాఖ్యానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 68 లక్షల కుటుంబాలకు తాగు నీరు సరఫరా ధ్యేయంగా శ్రీ పొట్టి శ్రీరాములు పేరిట రూపొందించిన జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ శనివారం నిడదవోలు నియోజక వర్గం పెరవలిలో శంకుస్థాపన చేశారు.

# సమాజంలో పోలియో లేకుండా చేద్దాం

**– పల్స్ పోలియో కార్యక్రమంలో టీడీపీ నాయకుల పిలుపు**

చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా చిన్నారులను రక్షించి, పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి మరియు గాజుల భగత్ పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో ఉన్న ప్రతి సందర్భంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారని వారు పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాకుండా, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడే సామాజిక ఉద్యమంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనాకాలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదని విమర్శించారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 18వ వార్డు సచివాలయ పరిధిలో పసి పిల్లలకు పోలియో చుక్కలు వేసే పల్స్ పోలియో కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆదివారం నుంచి మూడు రోజులపాటు పల్స్ పోలియో



కార్యక్రమం కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని ఎవరూ వదులుకోకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, నూర్ మహమ్మద్, భరత్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమరావతిలో కూటమి ప్రభుత్వంకి బిగ్ షాక్

**– వై యస్ ఆర్ సీపీ లో చేరిన టిడిపి నాయకులు**



రెడ్ బుక్ పరిపాలనలో జరుగుతున్న అన్యాయలు, అరాచకాలకు విసుగు చెంది పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో ఆదివారం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు . ఈ సందర్భంగా టీడీపీ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ షమీముల్లా, షేక్ షారుఖ్, షేక్ జరీనా, షేక్ షాజాది,షేక్ మీరాబీలకు నంబూరు శంకరరావు వై యస్ ఆర్ సీపీ కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ అత్యధిక సీట్లతో అధికారం సాధించాం అనే అహంతో కూటమి ప్రభుత్వం రాష్టంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని అన్నారు. కూటమిపాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని మళ్ళీ జగనన్న ప్రజా సంక్షేమ పాలన త్వరలో వస్తుందని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ప్రభుత్వ పాలన చూసి కూటమి నాయకులే అసంతృప్తితో ఉన్నారని త్వరలో వైసీపీ కి క్యూ కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే ప్రాధాన్యం ఎమ్మెల్యే సూచనలతో 19వ వార్డులో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలియో నిర్మూలన లక్ష్యానికి అనుగుణంగా, 1 సంవత్సరం నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారుల ఆరోగ్య భద్రత కోసం నిర్వహిస్తున్న పోలియో చుక్కలు కార్యక్రమం ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని 19వ వార్డులో విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టమైన సూచనలు, మార్గదర్శకత్వం మేరకు, పట్టణ అధ్యక్షులు గేడిపుడి విజయ్ కుమార్ నాయుడు ఆదేశాలు, సూచనలతో నిర్వహించబడింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయ పాలకమండలి సభ్యుడు గాదిపాకుల గోపి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున



పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో 19వ వార్డ్ అధ్యక్షులు జి. మధుబాబు, టౌన్ సెక్రటరీలు కార్తీక్,టీడీపీ కార్యకర్త రాజేష్ తదితరులు పాల్గొని ప్రతి ఇంటికీ చేరి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పాటు, తల్లిదండ్రులకు పోలియో నివారణ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా గాదిపాకుల గోపి మాట్లాడుతూ, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆలోచనల్లో పిల్లల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైన అంశం అని పేర్కొన్నారు. చిన్నారులకు సమయానికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని, అందుకే సుధీర్ రెడ్డి, విజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు బాధ్యతగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి తల్లిదండ్రుడు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పిల్లల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ పోలియో చుక్కలు కార్యక్రమం 19వ వార్డులో ఆదర్శంగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.

# అంతా మా ఇష్టం అంటున్న తాడువాయి, గింజపల్లి పడవ పాటదారులు.

ఫిట్నెస్ లేదని అధికారులకు తెలియదా.. తెలియకుండానే పాటలు పెట్టారా.. తెలియకుండానే ఇన్ని రోజులు నడుపుకునేలా చేశారా.. పైసలిస్తే ఎంతటి పనైనా ముందుకు సాగుతుందని అంతా మా ఇష్టమే అంటూ తాడువాయి, గింజుపల్లి పడవ నడిపే వారన్నారు. ఊరంతా మాట్లాడుకుని మేమంతా కలిసి నడుపుకుంటున్నామని ఎలాంటి ప్రమాద వస్తాయో ఊరు ప్రజలకు తెలియదా అధికారులు ఎవరూ మాట్లాడటానికి





అని వ్యంగ్యంగా ప్రశ్నిస్తున్నారు. ఏ పడవకి ఫిట్నెస్ లేదని అధికారులకు తెలియదా అని ఎద్దేవా చేశారు. జడ్పీలో టెండర్లు వేసి లక్షల కడుతుంటే, నాలుగు నెలలు వర్షాలు వచ్చి పడవ వేయకపోతే అధికారులకు కనిపించలేదా అని ప్రశ్నించారు. మచిలీపట్నంలో ఇవ్వవలసిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఒకరి కూడా ఇవ్వలేదని, అయినా మేము ఇంతే నడుపుతామని, ప్రజలే గుంపులు గుంపులుగా వచ్చి ఎక్కుతుంటే మాకేంటని... నడిపే వారి కూడా లైసెన్సులు లేవని డబ్బులు ఇస్తే ఏ అధికారి అయినా వెనుతిరిగి వెళ్తారని అన్నారు.

# పోలియో నిర్మూలనకు జనసేన నాయకుల పిలుపు

పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్య భవిష్యత్తును సురక్షితంగా మార్చుకోవచ్చని నాయకులు తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి తల్లి తండ్రి మాత్రమే కాకుండా సమాజం మొత్తానికి ఉన్న బాధ్యత అని జనసేన నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ మరియు సాగి సతీష్ మాట్లాడుతూ,దేశ నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోలియో నిర్మూలన సాధించాలంటే ప్రతి తల్లి తండ్రి బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. “ఈ రెండు చుక్కలే పిల్లల జీవితానికి నిండు భద్రత” అని వారు అన్నారు. ఇప్పటికే పోలియో చుక్కలు వేయించుకోలేని వారు ఎవరైనా ఉంటే, తమకు సమీపంలోని ఆశా వర్కర్లు లేదా సంబంధిత సిబ్బందిని సంప్రదించి రేపు కూడా చుక్కలు వేయించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జనసేన నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# 4వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ఇంచార్జి ఉలస రామ్మూర్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగవ వార్డులో పోలీస్ క్వార్టర్స్ సచివాలయం సమీపంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలస రామ్మూర్తి పాల్గొని, అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం కొంతమంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను స్వయంగా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మెప్మాకు సంబంధించిన రిసోర్స్ పర్సన్ లలిత పాల్గొని తమ సహకారం అందించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.




# గుండ్ల కండ్రిగలో ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతలో ఘనంగా జరుపుకుంటున్నారు. ఆ వేడుకలలో భాగంగా ఏర్పేడు మండలం గుండ్ల కండ్రిగ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బైరిపోగుల అనిల్ కుమార్ తన మిత్ర బృందంతో కలిసి కేక్ కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనను స్మరింపజేసే విధంగా సాగిందని పేర్కొన్నారు. ప్రతి పేదవాని గుండెల్లో ఒక కుటుంబ సభ్యుడిలా భరోసా కల్పించిన నాయకుడిగా జగన్ నిలిచారని ప్రశంసించారు. రానున్న రోజుల్లో మళ్లీ అలాంటి సుపరిపాలన వస్తుందని, అప్పుడు ప్రతి పేదవాడు సంతోషంగా, హాయిగా జీవిస్తాడని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజా, హేమలత, యుగేష్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు హాజరయ్యారు.



# రెండు చుక్కల మందుతో పోలియోను నిర్మూలించొచ్చు - అత్తిమల్ల,ఏటుకూరి

మండలంలో విజయవంతంగా కార్యక్రమం నిర్వహించారు. పెదకూరపాడు 3 సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, జిల్లా టిడిపి కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రెండు చుక్కలు బిడ్డ భవిష్యత్తును మారుస్తుందని పోలియో రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకునేందుకు రెండు చుక్కలే చాలని వారన్నారు. అధికారులు ఎంతో అవగాహన కల్పించి ప్రజల్లో చక్కగా చైతన్యం కల్పించాలని అందుకే ప్రతి ఒక్క తల్లి తండ్రి పల్స్ పోలియో తన బిడ్డలకు వేయించేందుకు క్యూ కడుతున్నారు అన్నారు. పోలియో నివారణ మందు వేయటం ఎంత బాధ్యతగా చేపట్టారు అవగాహన కార్యక్రమం కూడా అంత బాధ్యత గా చేపట్టి వైద్య సిబ్బంది మండలంలో అధిక సంఖ్యలో పోలియో డ్రాప్స్ వేయించారని ఆయన వారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అనుపమ, ఏఎన్ఎం అనూష కుమారి, ఆశా కార్యకర్తలు పరిశుద్ధ స్వప్న వైద్యసిబ్బంది పాల్గొన్నారు



# చిలక మహాలక్ష్మి ఆలయంలో సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతం






శ్రీకాళహస్తి పట్టణంలోని చెన్నై రోడ్డుపై, శుభం ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న చిలక మహాలక్ష్మి ఆలయంలో సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతాన్ని సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఈ వ్రత కార్యక్రమంలో 50 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.రామదూత అవధూత శిష్య బృందం ఆధ్వర్యంలో వ్రత పూజలు నిర్వహించగా, ఆలయ నిర్వహకులు చంద్రశేఖర్ నాయుడు, సిద్దులు నాయుడు నేతృత్వంలో కోటేశ్వరరావు జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు దంపతుల చేత సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రత పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహింపజేశారు. వ్రత పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా, పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వి కిరణ్ కుమార్, ఉన్నవ్ వాసుదేవ నాయుడు, గుడ్లూరు మోహన్ కిషోర్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీకాళహస్తిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ (ఎస్టీ కాలనీ)లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి హాజరై కేక్ కట్ చేసి, కాలనీవాసులకు పండ్ల వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీకాళహస్తీశ్వర స్వామి మరియు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఆయనకు ఉండాలని ప్రార్థించారు.ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బావులూరు అంకయ్య, శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, సిల్వనురు రాజారెడ్డి, ఐటీ జనరల్ సెక్రటరీ వేదంశివ, రవి, వసంత్తో పాటు కాలనీవాసులు తులసి రాం రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శబరిమల యాత్ర



శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం, సుభిక్షం కోసం ఉన్నతమైన సంకల్పంతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన స్నేహితులతో కలిసి శబరిమల యాత్ర చేపట్టారు. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ తన స్నేహితులతో కలిసి యాత్రకు బయలుదేరారు. యాత్రలో భాగంగా శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం సన్నిధానానికి చేరుకున్న ఎమ్మెల్యే అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణ హితార్థం ప్రజల ఆయురారోగ్యాలు, సంపద, శాంతి, శ్రేయస్సు కోసం స్వామివారి ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించేలా పాలన అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. హరి హర పుత్రుని కృపాకటాక్షాలు ప్రజలందరికీ లభించాలని ఆయన ఆకాంక్షించారు.

# జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 2025

*– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి*
*– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ*




సంగారెడ్డి ఆధ్వర్యంలో, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు 21 డిసెంబర్ 2025 (ఆదివారం) న సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్కు ముఖ్య అతిథిగా కె. జయంతి మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, సంగారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం నందు న్యాయమూర్తి మాట్లాడుతు,జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశాలు అనగా ప్రజలకు సులభమైన, వేగవంతమైన న్యాయం అందించడం కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడం పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగా వివాద పరిష్కారం చేయించడం ఖర్చు మరియు సమయాన్ని ఆదా చేయడం.లోక్ అదాలత్లో కేసుల పరిష్కారానికి ఎలాంటి కోర్టు ఫీజు ఉండదు. పెండింగ్ కేసులు పరిష్కారమైతే చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుంది.లోక్ అదాలత్ అవార్డు సివిల్ కోర్టు డిక్రీగా పరిగణించబడుతుంది. లోక్ అదాలత్ అవార్డు తుది నిరయంగా ఉంటుందిబీ అప్పీల్ అవకాశం ఉండదు అని తెలిపారు.రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడిన కేసుల వివరాలు క్రింద ఉన్నాయి 1.క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 3635 2.సివిల్ కేసులు - 39 3.మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు - 19.1,31,20000/- 4.బ్యాంకు రికవరి కేసులు - 534 5.సైబర్ క్రైమ్ కేసులు -21 మొత్తం కేసులు - 4248 కే జయంతి ,జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి తేజో కార్తీక్ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి బి.సౌజన్యజిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి.ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి కె.ధన లక్ష్మి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, సంగారెడ్డి.టి. దుర్గా రాణి, ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి, సంగారెడ్డి కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు,పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్పిఎల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పబ్లిక్ స్పీకింగ్

విద్యార్థుల్లో ప్రజాభాషణ (పబ్లిక్ స్పీకింగ్) నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఎస్ఎల్పిఎల్ ( శ్రద్ధ లార్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్) ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్టూడెంట్ అంబాసడర్ ప్రోగ్రామ్ ను జగిత్యాల పట్టణంలోని ఈషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ , గౌతమ హైస్కూల్లో లో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భాషలు అలాగే గణితం, సైన్స్, సోషల్ వంటి ప్రధాన కోర్ సబ్జెక్టుల నుంచి అంశాలు, టాపిక్స్పై విద్యార్థులు కెమెరా ముందు ప్రేక్షకుల సమక్షంలో స్వేఛగా మాట్లాడేలా ప్రోత్సహించారు. ముఖ్యంగా ఇలాంటి ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్పష్టమైన భావవ్యక్తీకరణ, వేదికపై మాట్లాడే నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు చేసిన ప్రసంగాల వీడియోలను వరల్డ్ ఆఫ్ విస్డం మొబైల్ అప్లికేషన్లో,అలాగే ఎస్ఎల్పిఎల్ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్లో పొందుపరచనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ వీడియోలు ఇతర విద్యార్థులకు కూడా నేర్చుకునే వేదికగా



ఉపయోగపడతాయని సంస్థ నిర్వాహకులు అన్నారు. ఎస్ఎల్పిఎల్ మేనేజ్మెంట్ టీమ్లోని డైరెక్టర్లు ప్రత్యూష ప్రబల , రమేష్ మామిడాల లు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడానికి చేపట్టిన ఈ ప్రోగ్రాంకు పాఠశాలల ఉపాధ్యాయులు ఎంతో సహకారం అందించారని, అలాగే విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ ప్రతినిధి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి ప్రజాభాషణ కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా విద్యార్థులను ధైర్యంగా తమ ఆలోచనలను వ్యక్తపరచగల వక్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను ఎస్ఎల్పిఎల్ కొనసాగించనుందని తెలియజేశారు.

# రామడుగు మండలంలో హత్య కేసు ఛేదన ఐదుగురు నిందితుల అరెస్ట్

కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) అనుమానాస్పద మ ృతి కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.



**ఘటన వివరాలు**

పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు.

**రూ. 3 లక్షలకు సుపారీ**

నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్ను సంప్రదించాడు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్లకు అంజయ్యను చంపేందుకు రూ. 3 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు.

**పథకం ప్రకారం హత్య**

ఈ నెల 02వ తేదీన మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచారు. అక్కడ అతనికి అమితంగా మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మ ృతదేహాన్ని D-8 కెనాల్లోకి తోసేశారు.

**పోలీసుల దర్యాప్తు**

తేదీ 05-12-2025న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారు. అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది.

**అరెస్టయిన నిందితులు**

- గాదె లచ్చయ్య (మ ృతుడి తండ్రి) - గాదె శిరీష (మ ృతుడి భార్య) - ఉప్పరపల్లి కోటేశ్వర్ (సుపారీ హంతకుడు) - మహమ్మద్ అబ్రార్ (సుపారీ హంతకుడు)
- కొలిపాక రవి (మధ్యవర్తి) - స్వాధీనం చేసుకున్న వస్తువులు - నేరానికి ఉపయోగించిన ఫోన్లు మరియు బైక్ (TS02L1367).- నిందితుల వద్ద నుండి సుమారు రూ. 40,000/- నగదు (మిగతా మొత్తం రికవరీ చేయాల్సి ఉంది).కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# సమ్మక్క సారలమ్మ జాతర, గిరిజన సంస్కృతి పరిరక్షణ కీ భారతీయ జనతా పార్టీ పెద్ద పీట

2026 లో జరగబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందరరేగా కేంద్రం ప్రభుత్వం పెద్దలను జాతర అభివ ృద్ధి కోరకు ప్రతి జాతరకు కేటాయిస్తున్నట్లు గా ఈ జాతరకు కేటాయించాలి అని భారతీయ జనతాపార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు, జిల్లా కమిటీ సభ్యులు పూజారుల సంఘం నాయకులతో దేశ రాజధానీ లో ముఖ్య నాయకులను కలవడం జరిగింది కార్యక్రమం లో భాగంగా డిసెంబర్ 21 న జాతీయ ఎస్ టీ కమిషన్ సభ్యులు జే హుస్సేన్ నాయక్ ను కలవడం జరిగింది జాతర సమయం లో గిరిజన వ్యవసాయ భూములు కోల్పోతున్నారని, వారికీ ప్రభుత్వం తరుపున పునరావాసం కల్పించాలి అన్నారు, రెండోవ పంట నష్టం కూడా అందించాలి అని కోరడం జరిగింది, భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి అన్నారు హుస్సేన్ నాయక్ గారు మాట్లాడుతు గిరిజన సంస్క ృతి పరిరక్షణ భారతీయ జనతా పార్టీ బాధ్యత, గిరిజన పూజారుల, సంఘాల, ప్రజల మనోభావాల అనుగుణంగా జాతర అభివ ృద్ధి కీ కేంద్ర ప్రభుత్వం తొడుగు ఉంటుంది అన్నారు, సమ్మక్క సారలమ్మ జాతర మన దేశం నీకీ ప్రత్యేకమైన పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘాల నాయకులు సిధబోయిన సురేందర్, చందా మహేష్, భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భర్తపురం నరేష్ గారు, జిల్ల కార్యదర్శి మండల లవన్, జిల్లా సీనియర్ నాయకులు పొడెం రవీందర్ గారు, వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శి డా సంతోష్ కుమార్ మైపతి గారు హాజరయ్యారు